జీహెచ్‌ఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా స్వర్ణలత



సికింద్రాబాద్: జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా నియమితులైన స్వర్ణలత మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాల కారణంగా అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తిచేయడంతో పాటు, సికింద్రాబాద్ ప్రజలు ఇబ్బందులపాలు కాకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

జాయింట్ సీఈఓ బాధ్యతల స్వీకరణ



కంటోన్మెంట్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ జాయింట్ సీఈవోగా ఆశిఖ్ హుస్సేన్ బాధ్యతలు స్వీకరించారు. ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్స్ సర్వీసెస్‌కు చెందిన ఆశిఖ్ హుస్సేన్ ఇటీవలే నిథెమ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్నారు. సికింద్రాబాద్ జాయింట్ సీఈఓగా పనిచేస్తున్న పల్లవి విజయ్ వర్షీ, అహిల్యా నగర్ (అహ్మద్‌నగర్) సీఈఓగా బదిలీపై వెళ్తుండగా, ఆమె స్థానంలో ఆశిఖ్ హుస్సేన్ నియమితులయ్యారు. సీఈఓ మధుకర్ నాయక్ నూతన జాయింట్ సీఈఓకు పదవీ బాధ్యతలు అప్పగించారు.

ఎన్‌సీసీ రాష్ట్ర లీగల్ వింగ్ గౌరవాధ్యక్షుడిగా సుధీర్‌కుమార్



లాలాపేట: నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్(ఎన్‌సీసీ) తెలంగాణ రాష్ట్ర లీగల్ వింగ్ గౌరవాధ్యక్షుడిగా చి.సుధీర్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ఎన్‌సీసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బిషప్ సంజయ్ ఆనంద్ ఈ నియామకాన్ని మంగళవారం ప్రకటించారు. రానున్న రోజుల్లో ఎన్‌సీసీ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్రైస్తవుల లీగల్ సమస్యలపై సుధీర్ కుమార్ సేవలందిస్తారన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీలో 'జర్మనీలో పరిశోధన దినం'

లాలాపేట: ఉస్మానియా యూనివర్సిటీ డీఏఏడీ ఇన్ఫర్మేషన్ సెంటర్, చెన్నై ఆఫీస్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఆఫైర్స్(ఓఐఏ) సంయుక్తంగా మంగళవారం ఓయూ ఆర్ట్స్ కళాశాలలో 'జర్మనీలో పరిశోధన దినం–పీహెచ్‌డీకి ప్రాధాన్యత' అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ గౌరవ కాన్సుల్ అమితా దేశాయ్ పాల్గొని మాట్లాడుతూ జర్మనీలో ఉన్నత విద్య, డాక్టోరల్ పరిశోధన, ఆర్థిక సహాయ అంశాలపై విద్యార్థులకు, పరిశోధకులకు అవగాహన కల్పించారు. ఓఐఏ డైరెక్టర్ ప్రొ. విజయ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. కాశీం, కవితా సోమసుందరం, డా. రామకృష్ణ, డా. నాగేశ్వర్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓయూలో కాంట్రాక్ట్ ఉద్యోగుల నిరసన

లాలాపేట: ఉస్మానియా యూనివర్సిటీ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులు మంగళవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. మినిమం టైం స్కేల్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, యూనివర్సిటీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. 25 ఏళ్ల నుంచి చాలీ చాలనీ వేతనాలతో వెట్టిచాకిరీ చేస్తున్నామన్నారు. పెరుగుతున్న ధరలకు, ఇంటి అద్దెలతో తమకు వచ్చే అత్తెసరు జీతాలతో సతమతమవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులు సంఘం అధ్యక్షుడు సూర్యచందర్, ప్రధాన కార్యదర్శి చేర్యాల శ్రీనివాస్,రాగిణి, వీరేశం, యారాల రాజేష్, కట్కూరి శ్రీకాంత్, హుస్సేన్ పాషా తదితరులున్నారు.

సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తున్న కార్పొరేటర్

బీజేవైఎం డివిజన్ అధ్యక్షుడు ఉదయ్‌యాదవ్



అడ్డగుట్ట: ఇటీవల భారీ వర్షాల కారణంగా ఏసీఎస్ నగర్‌లో వర్షపునీరు నిల్వ ఉండటం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేవైఎం డివిజన్ అధ్యక్షుడు గెల్లు ఉదయ్‌యాదవ్ అన్నారు. మంగళవారం జలమండలి, జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి ఏసీఎస్ నగర్‌లో బీజేపీ నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా ఉదయ్‌యాదవ్ మాట్లాడుతూ స్థానిక సమస్యలను పరిష్కరించడంలో కార్పొరేటర్ ఘోరంగా విఫలమైందన్నారు. భారీ వర్షాలతో డివిజన్ పరిధిలోని అనేక ప్రాంతాల్లో సమస్యలు ఉత్పన్నమయ్యాయన్నారు. బస్తీల్లో పర్యటించి సమస్యలను పరిష్కరించే దిశగా స్థానిక కార్పొరేటర్ ముందుకు రావడం లేదని ఆరోపించారు. బస్తీలో నీటి నిల్వలు ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులను కోరారు. ఈ పర్యటనలో జలమండలి డీజీఎం విద్యా సాగర్, ఏఈ శ్రవంతి, జీహెచ్‌ఎంసీ ఏఈ ఆశిష్ తివారి, బీజేపీ నాయకులు స్వామి, ప్రేమతల, రాజశేఖర్, రాజ్‌కుమార్, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట కట్టమైసమ్మ ఆలయంలో..



బల్కంపేటలో మంగళగౌరిగా..



కనకదుర్గా దేవిగా..



సనత్‌నగర్‌లో గాయత్రీదేవిగా..



జగజ్జననీ నమోస్తుతే..

దేవీశరన్నవరాత్రి మహోత్సవాలు కన్నులపండువగా కొనసాగుతున్నాయి. అమ్మవారు రోజుకొక అలంకరణలో దర్శనమిస్తున్నారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు, కుంకుమార్చనల్లో భక్తజనం నిమగ్నమయ్యారు. ప్రతిరోజూ సాయంత్రం పలు ఆలయాల్లో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

– సికింద్రాబాద్ / కంటోన్మెంట్ / సనత్‌నగర్ జోన్ల బృందం



మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న బాలకృష్ణ సతీమణి వసుంధర



లాలాపేట పోచమ్మ దేవాలయంలో అమ్మవారి పూజల్లో పాల్గొన్న నాయకులు



సవరాలబస్తీ దుర్గాదేవి మండపంలో జైభజరంగ్‌దళ్ సమితి



అమ్మవారిని దర్శించుకున్న బీజేపీ నాయకులు



అమ్మవారిని దర్శించుకున్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ దంపతులు



మేడిబావి కనకదుర్గ ఆలయంలో సామూహిక కుంకుమార్చన



తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యునిటీ హాల్లో..



బేగంపేట కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు



సీతారాంనగర్ పోచమ్మ దేవాలయంలో అన్నదానం చేస్తున్న చైర్మన్ పరికిబండ కళాప్రకాశ్



బౌద్ధనగర్‌లో..

డిఫెన్స్ స్థలంలోని అక్రమ నిర్మాణం కూల్చివేత



అక్రమ నిర్మాణం కూల్చివేస్తున్న డిఫెన్స్ ఎస్టేట్స్ అధికారులు

కంటోన్మెంట్: రక్షణ శాఖ స్థలంలో అక్రమంగా నిర్మించిన భవనాన్ని డిఫెన్స్ ఎస్టేట్స్ కార్యాలయం, కంటోన్మెంట్ బోర్డు సిబ్బంది సంయుక్తంగా కూల్చివేశారు. కంటోన్మెంట్ నాలుగోవార్డు పరిధిలోని జీఎల్ఆర్ సర్వే నెంబర్ 482లో 3.18 ఎకరాల బీ–4 కేటగిరి స్థలం ఉంది. డిఫెన్స్ ఎస్టేట్స్ కార్యాలయ ఆదీనంలోని ఈ స్థలంలో సుమారు 200 గజాలు ఆక్రమించి కొందరు నిర్మాణం చేపట్టారు. దీనిపై అభ్యంతరం తెలుపుతున్న డిఫెన్స్ ఎస్టేట్స్ కార్యాలయ అధికారులు పబ్లిక్ ప్రెమిసెస్ (ఎవిక్షన్ ఆఫ్ అనాథరైజ్డ్ ఆక్యుపెంట్స్) యాక్ట్ –1971 ప్రకారం నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ అక్రమ నిర్మాణం కొనసాగిస్తూ ఉండటంతో, డీఈఓ దినేశ్ కుమార్ రెడ్డి కూల్చివేతలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు తగిన సహకారం అందించాలని కంటోన్మెంట్ బోర్డు అధికారులను కోరారు. మంగళవారం ఉదయం సదరు అక్రమ నిర్మాణాన్ని అధికారులు కూల్చివేశారు.

ప్రజా సంక్షేమ పథకాలను ప్రోత్సహిస్తాం

రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



అమీర్‌పేట: ప్రజా సంక్షేమ పథకాలను మరింతగా ప్రోత్సహించనున్నట్లు రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో 39వ చాప్టర్ కన్వెన్షన్ క్వాలిటీ కాన్సెప్ట్ అనే అంశంపై రెండో రోజుల జరిగిన సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలు, ప్రాంతాల మధ్య ఉత్తమ పద్ధతులను పంచుకునేలా సహకరించుకోవాలని తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రాజెక్ట్‌లకు గోల్డ్, సిల్వర్ అవార్డులను అందజేశారు.

నేడు కూకట్‌పల్లిలో పెన్షనర్ల ధర్నా

సనత్‌నగర్: రాష్ట్ర ఈపీఎస్–95 పెన్షనర్ల పెన్షన్ పెంపుదల కోసం జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ప్రశాంత్‌నగర్ బస్ టెర్మినల్ వద్ద గల కూకట్‌పల్లి పీఎఫ్ కార్యాలయం ఎదుట బుధవారం ఉదయం 10 నుంచి ఎన్ఏసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు శ్రీలక్ష్మి కరవది, జనరల్ సెక్రటరీ వైపీ సుబ్బయ్య, ఏపీబీఈఎఫ్ మాజీ సెక్రటరీ పూర్ణానీ మల్లారె తెలిపారు.

జీహెచ్‌ఎంసీ అధికారుల పర్యటన

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

పద్మారావునగర్: ముషీరాబాద్ చౌరస్తా సమీపంలోని బోలక్‌పూర్‌రోడ్డు బొంగుల దుకాణాల సముదాయం రోడ్డుపై నిత్యం ఏరులైపారుతున్న మురికి నీటి వరద సమస్యను పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేశారు. మంగళవారం జలమండలి డీజీఎం ఆశీష్, జీహెచ్‌ఎంసీ ఏఈ సన్నీ తదితరులు ఈ ప్రాంతాన్ని సందర్శించి మురికినీటి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు, దుకాణాల సముదాయం వ్యాపారస్తులు పెద్ద ఎత్తున అధికారులకు తమ సమస్యను వివరించారు. నెలల తరబడి నుంచి రోడ్డుపై మురికినీటి ప్రవాహంతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని చెప్పారు.



మురుగునీటి పారుదల ప్రాంతాన్ని పరిశీలిస్తున్న జలమండలి డీజీఎం ఆశీష్, జీహెచ్‌ఎంసీ ఏఈ

జలమండలి, జీహెచ్‌ఎంసీ అధికారులు సమన్వయంతో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని బీజేపీ నాయకులు శీలం శివలింగం, బీఆర్ఎస్ నాయకులు షాయద్, శీలం ఎల్లేష్, శ్రీనివాస్, దుర్గేష్ తదితరులు అధికారులను కోరారు.

దాడికి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం

గాంధీఆస్పత్రి: వైద్యులపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేసి చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం (టీజీజీడీఏ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ నరహరి, లాలుప్రసాద్‌రాథోడ్ డిమాండ్ చేశారు. సికింద్రాబాద్ గాంధీ టీజీజీడీఏ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. మహబూబబాద్ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్‌పై జరిగిన సామూహిక దాడిని తీవ్రంగా ఖండించారు. వైద్యులపై దాడులకు పాల్పడిన సహించేది లేదన్నారు. హింసాత్మక ఘటనలు సమాజానికి మంచిదికాదని, వైద్యుల మనోధైర్యాన్ని దెబ్బతీస్తాయన్నారు. పారదర్శకంగా దర్యాప్తు చేపట్టి



మాట్లాడుతున్న టీజీజీడీఏ ప్రతినిధులు

దాడికి పాల్పడిన వారిని చట్టప్రకారం శిక్షించాలని కోరారు. నల్లబాడ్జీలతో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గాంధీ యూనిట్ అధ్యక్ష,కార్యదర్శులు భూపేందర్‌సింగ్ రాథోడ్, అబ్బయ్య, ట్రెజరర్ రవి, టీజీజీడీఏ ప్రతినిధులు మురళీ, కళ్యాణ్, వెంకటమణి, రాంబాబు, వంశీకృష్ణ, దివ్యరాణి, సుబోధ్, కృపాల్‌సింగ్, రాజేష్, నాజీమ్, నవీన్, మురళీకృష్ణ, రమేష్, లక్ష్మీకాంత్, మీనాక్షి, సరితలు పాల్గొన్నారు.

శ్మశానవాటిక పరిరక్షణకు అండగా ఉంటా

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

బన్సీలాల్‌పేట్: బన్సీలాల్‌పేట్ డివిజన్ చాచా నెహ్రూనగర్‌లోని కురుమ కులస్తుల శ్మశానవాటిక పరిరక్షణకు అన్ని విధాలా అండగా ఉంటానని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ కురుమ కులస్తులకు హామీ ఇచ్చారు. శ్మశానవాటిక విషయమై కొన్ని రోజుల నుంచి స్థానికంగా తీవ్ర ఆందోళన, ఉద్రిక్తతలు జరుగుతున్న నేపథ్యంలో మంగళవారం రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఈ ప్రాంతాన్ని సందర్శించారు. శ్మశానవాటిక విషయమై ఆయన అక్కడే ఉన్న సికింద్రాబాద్ ఆర్డీఓ సాయిబాబాను వివరణ కోరారు. ఈ సందర్భంగా ఆర్డీఓ సాయిబాబా బదులిస్తూ రెవెన్యూ రికార్డుల ప్రకారం సదరు స్థలం శ్మశానవాటికగానే ఉందన్నారు. అయితే సదరు నిర్మాణదారుడు కోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారని చెప్పారు. కోర్టు స్టే ఇచ్చిన సర్వే నెంబర్, శ్మశానవాటిక సర్వే నెంబర్లు వేర్వేరుగా ఉన్నాయని ఆర్డీఓ సాయిబాబా వివరించారు. శ్మశానవాటిక జోలికి వచ్చే వారిపై



శ్మశానవాటిక స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎమ్మెల్యే పోలీసులను ఆదేశించారు. సదరు స్థలాన్ని శ్మశానవాటికకు కేటాయించి సౌకర్యాలు, సదుపాయాలు కల్పిస్తామని ఆయన కురుమ సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కె. హేమలత, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ డాకునాయక్, సికింద్రాబాద్ తహసీల్దార్ పాండునాయక్, కురుమ సంఘం నాయకులు శివప్రసాద్, వెంకట్‌బాబు, అరుణ్ కుమార్, సురేష్‌లతో పాటు బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీపతి, వెంకటేషన్ రాజు, కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఉత్సవాలకు తరలిరండి

కంటోన్మెంట్: బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం ఆధ్వర్యంలో 24న పీపుల్స్ ప్లాజాలో నిర్వహిస్తున్న బతుకమ్మ ఉత్సవాలకు కంటోన్మెంట్ నియోజకవర్గ మహిళలు పెద్దసంఖ్యలో తరలిరావాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలతో వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ నేడు విశ్వవ్యాప్తంగా జరుపుకోవడం మనకు ఎంతో గర్వకారణం అని చెప్పారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నగేష్, మాజీ బోర్డ్ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, నాయకులు టీఎన్ శ్రీనివాస్, పాండు యాదవ్, శ్యామ్, లోకనాథం, అనిత ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ప్రాముఖ్యత తెలియాలి

సనత్‌నగర్: నేటితరానికి బతుకమ్మ ప్రాముఖ్యత తెలియాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. జెక్‌కాలనీ బతుకమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 29న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బతుకమ్మ చౌరస్తాలో జరిగే సద్దుల బతుకమ్మ వేడుకలకు హాజరుకావాలని మంగళవారం ఎమ్మెల్యేను కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. జెక్‌కాలనీ ఫెడరేషన్ అధ్యక్షుడు మల్లు ప్రసాద్, ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు చింతిరెడ్డి ప్రభ, ప్రధాన కార్యదర్శి అన్నపూర్ణ ఆధ్వర్యంలో కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన ప్రతికను అందజేశారు. ప్రతినిధులు రమణమ్మ, విజయలక్ష్మి, పర్వతవర్ధిని, భాగ్యలత, అమరావతి, మల్లు అలివేలు మంగ, సృజన, శ్రీదేవి, స్వప్న, జ్యోతి, సుధ, సత్యకళ, రాధిక, హైమావతి, కృష్ణకుమారి, స్వరూప, హరిత, సంధ్య, రాజ్యలక్ష్మి, విజయ, బేబి, శారద, శైలజ, మహాలక్ష్మీ, జీవనజ్యోతి తదితరులు ఉన్నారు.

వరద నీటి సమస్యకు పరిష్కారం చూపిస్తాం

మాణికేశ్వర్‌నగర్‌లో జీహెచ్‌ఎంసీ అధికారులు

లాలాపేట: ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఓయూ క్యాంపస్ నుంచి వస్తున్న వరద ప్రవాహంతో మాణికేశ్వర్‌నగర్ ప్రధాన రహదారి జలమయమైంది.దీంతో పాటు రోడ్డంతా పాడైతుంది. ఈ విషయమై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుతో బీఆర్ఎస్ యువజన విభాగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు అలకుంట హరి, సికింద్రాబాద్ సర్కిల్ జీహెచ్‌ఎంసీ ఈఈ సువర్ణ, డీఈ స్వర్ణలత, ఏఈ వేణు తదితరులు మంగళవారం ఆ ప్రాంతంలో పర్యటించారు. ఓయూ నుంచి వరద ప్రవాహం వస్తున్న ప్రాంతాలను పరిశీలించారు. దీంతో పాటుగా వర్షానికి పాడైన రోడ్లు, నూతనంగా చేపట్టిన డ్రైనేజీ పైపులైన్ నిర్మాణం, కమ్యూనిటీ హాల్‌ల మరమ్మతులు తదితర సమస్యలను అక్కడి



ప్రజలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన అధికారులు సమస్యలన్నింటికీ ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు. ఓయూ క్యాంపస్ నుంచి వస్తున్న వరద నీటిని మళ్లించి రోడ్లు దెబ్బతినకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వేముల మల్లేశ్, కల్యాణ్, కుమార్, ఓర్సు కృష్ణ, వేముల శ్రీనివాస్, సత్తయ్య, గండికోట ఆనంద్, అంజనేయులు, రవితేజ, బోదాసు రాము, ముత్యాలు, వీరన్న, కోతి దాస్, శ్రీనివాస్, ఆలకుంట కుమార్, మహేశ్ తదితరులు ఉన్నారు.

వైభవంగా ప్రారంభమైన ఆలయ బ్రహ్మోత్సవాలు

రాంగోపాల్‌పేట్: సికింద్రాబాద్ శివానగర్‌లోని వేంకటేశ్వర పెరుమాళ్ దేవాలయంలో మంగళవారం నుంచి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అంకురార్పణతో మొదలైన పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో సత్యమూర్తి మాట్లాడుతూ.. వచ్చే నెల 2వరకు ఈ బ్రహ్మోత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఉత్సవాలతో బ్రహోత్సవాలు ముగుస్తాయన్నారు.

రామ రామ రామ ఉయ్యాలో..



ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట బతుకమ్మ ఆడుతున్న అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు



జెక్‌కాలనీ వాసవీ సెంట్రల్ కోర్టు వద్ద బతుకమ్మ వేడుకల్లో మహిళలు

సనత్‌నగర్: రామ రామ రామ ఉయ్యాలో.. శ్రీరామ రామ ఉయ్యాలో అంటూ వాడవాడలా బతుకమ్మ ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బతుకమ్మ వేడుకలతో జెక్‌కాలనీ ప్రత్యేక శోభను సంతరించుకుంటోంది. కాలనీ ఫెడరేషన్ సహకారంతో బతుకమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జెక్‌కాలనీ గాంధీ విగ్రహం వద్ద వాసవీ సెంట్రల్ కోర్టు వద్ద బతుకమ్మ వేడుకలు జరిగాయి. ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు చింతిరెడ్డి ప్రభ, ప్రధాన కార్యదర్శి అన్నపూర్ణలతో పాటు సభ్యులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఫెడరేషన్ అధ్యక్షుడు ప్రసాద్, సుబ్బరాజు, విశ్వనాథరాజు తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో..

లాలాపేట: ఉస్మానియా యూనివర్సిటీలో మంగళవారం బతుకమ్మ పండుగను యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడులకు కవి, గాయకులు, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న ముఖ్యతిథిగా హాజరై బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమంలో వీసీ ప్రొ. కుమార్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. కాశీం, ప్రొఫెసర్ మాయాదేవి, డా.నాగేశ్వర్‌రావు తదితరులున్నారు.

నాలాపై ఆక్రమణల తొలగింపు

ధర్నాకు దిగిన బాధితులు

అమీర్‌పేట: డివిజన్ గాయత్రినగర్ కాలనీ నాలాపై ఉన్న ఆక్రమణలు తొలగించాలని ఎమ్మెల్యే ఆదేశాలతో అధికారులు మంగళవారం ఆక్రమణలను తొలగించారు. దీంతో బాధితులు ధర్నాకు దిగారు. తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న స్టాల్స్‌ను తొలగించి, మహిళలను ఇబ్బందులకు గురి చేయడం ఏమిటని అమీర్‌పేట కార్పొరేటర్ ప్రశ్నించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఇళ్లు, వ్యాపార సంస్థల్లోకి పెద్ద ఎత్తున వరద నీరు చేరి, తీవ్రంగా నష్టం వాటిల్లింది. కాలనీ అసోసియేషన్ ద్వారా విషయం తెలుసుకున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ కాలనీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హైడ్రా, జీహెచ్‌ఎంసీ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే కాలనీలోకి కనీవినీ ఎరుగని విధంగా వరద నీరు వచ్చి చేరిందని తెలిపారు. స్వర్ణజయంతి కాంప్లెక్స్, మైత్రివనమ్ వద్ద పురాతన నాలాల్లో పూడికతీత చేపట్టి, ఆ నాలా లైన్‌ను గాయత్రినగర్ కాలనీకి వచ్చే నాలా లైన్‌లో కలిపారని చెప్పారు. అయితే కాలనీలోని నాలా పునరుద్ధరణ పనులు పూర్తి కాకుండానే కాలనీ నాలాలోకి పై నుంచి వచ్చిన నాలా లైన్ కలపడంతో ఇళ్లలోకి వరద నీరు వచ్చిందని వాపోయారు. పైగా నాలాపై అప్పుడే ఆక్రమణలు వెలిశాయని, వాటిని తొలగించాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై స్పందించిన తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధికారుల తీరును తప్పు పట్టారు. నాలాపై ఉన్న ఆక్రమణలను కూడా తొలగించాలని ఆదేశించి వెళ్లారు. టౌన్ ప్లానింగ్ అధికారులు పనులు చేపట్టారు.

పర్మనెంట్ స్ట్రక్చర్స్ ఉంటే తొలగించాలి: అమీర్‌పేట కార్పొరేటర్

◆ నాలాపై పర్మనెంట్ స్ట్రక్చర్స్ ఉంటే తొలగించాలే తప్ప తాత్కాలిక స్టాల్స్‌ను ఏర్పాటు చేసుకుని చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని అమీర్‌పేట కార్పొరేటర్ సరళ అన్నారు. అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ శేషుకుమారి మహిళల్ని బండ్లు తీయాలని బెదిరించి వెళ్లడంతో పాటు అధికారులపై ఒత్తిడి తెచ్చి తొలగిస్తున్నారని ఆరోపించారు. బాధిత మహిళలకు న్యాయం జరిగేలా అండగా ఉంటానని స్పష్టం చేశారు.



స్టాల్స్‌ను తొలగిస్తున్న అధికారులు



రోడ్డుపై ధర్నా చేస్తున్న మహిళలు